భూ సమస్యలకు పరిష్కారం చూపాలి


వినతిపత్రం ఇస్తున్న యువజన సంఘం ప్రతినిధులు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని పెద్ద కంచెలోని అసైన్డ్ భూముల విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని కోరుతూ శనివారం అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాపోలు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి చంటి శ్రీను, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మొత్తం 47 కుటుంబాలకు ఒక్కొక్కరికి 5.18 ఎకరాల పొలం ఉందన్నారు. గతంలో మాదిరిగా ఎకరానికి 600 గజాల చొప్పున ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. యువజన సంఘం ముఖ్య సలహాదారులు రాపోలు శంకరయ్య, నర్సింహ్మ, చిన్నంగల్ల కుమార్, జంగయ్య, రామస్వామి, మైసగల్ల కుమార్ తదితరులున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛ రిక్షాల అందజేత



రిక్షాను అందజేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: ప్రజలకు పారిశుద్ధ్యంలో మెరుగైన సేవలందించాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ సూచించారు. శనివారం ప్రశాంత్ నగర్ కమ్యూనిటీహాల్‌లో శానిటేషన్ వర్కర్లకు చెత్త సేకరించే రిక్షాలు, పుష్‌కార్ట్స్ అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యంలో ఆదర్శంగా డివిజన్‌ను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు. ఇంటింటికి చెత్త అందజేయని వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, చెత్త సేకరించే ఆటో వాళ్లకు అనుసంధానం చేయాలన్నారు. అదనపు సిబ్బంది అవసరం ఉందని దీనికి తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. శానిటరీ సూపర్‌వైజర్ చింత శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ రాములు, శేఖరయ్య, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, రత్నభూషణ్ తదితరులు పాల్గొన్నారు.


మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌కు మంజూరైన 3 రిక్షాలను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఇష్టానుసారంగా పారవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఎఫ్ఏ లక్ష్మి, స్థానిక బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.


కార్మికులకు రిక్షాలను అందజేసిన కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి


గాయత్రీ దేవీ అలంకరణలో..


ప్రత్యేక అలంకరణలో..


జ్ఞానసరస్వతి అమ్మవారు..


అన్నపూర్ణాదేవీగా..


మల్లన్న దేవాలయంలో..

గాయత్రీ దేవీ నమోస్తుతే

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో దేవీ శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారు గాయత్రీ, అన్నపూర్ణ, వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. పలు ఆలయాల్లో కుంకుమార్చనలు, అన్నదానంతో పాటు ప్రజాప్రతినిధులు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.


పూర పోచమ్మ, కూర పోచమ్మ ఆలయంలో..


ఉప్పలమ్మ ఆలయంలో..


చక్రిపురంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


అన్నదానంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి


బంజారా కాలనీలో పరమేశ్వర్‌రెడ్డి


అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్


రామాలయంలో లక్ష గాజులతో అమ్మవారికి అర్చన

ఘనంగా వెంకటస్వామి జయంతి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో శనివారం వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్‌లు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ మెంబర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మల్లాపూర్: దసరా, దేవీ శరన్నరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజిగిరి డీసీపీ పద్మజారెడ్డి సూచించారు. శనివారం సాయంత్రం రాచకొండ సీపీ ఆదేశాల మేరకు మల్లాపూర్ వీఎస్ఆర్ గార్డెన్‌లో దుర్గామాత విగ్రహ నిర్వాహకులతో కో– ఆర్డినేషన్ సమావేశం జరిగింది. దసరా, దుర్గామాతా నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, కుషాయిగూడ ఏసీపీ మహేష్, నాచారం ఇన్‌స్పెక్టర్ రుద్వీర్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సయ్య, నాచారం ఏఈ నాగరాజు, హబ్సిగూడ ఏఈ రాంరెడ్డి, చర్లపల్లి ఎస్ఎఫ్ఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌కు మరిన్ని నిధులు కేటాయించండి


సీఎంతో మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటును అందించారని త్వరలో మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నియామకం

ఉప్పల్: చిలుకానగర్ శాఖ సీపీఎం మహాసభ కార్యదర్శిగా జె.లళితను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఎం పార్టీ కార్యదర్శి జె. వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిలుకానగర్ స్థానిక సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు తమ వంతుగా పోరాడతామని చెప్పారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

గౌతంనగర్: ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్ ప్రారంభించి పదేళ్లు పూర్తైనందున శనివారం గౌతంనగర్ డివిజన్‌లో బీజేపీ నేతలు చెత్తను తొలగించి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, గణ, బాలసుబ్రహ్మణ్యం, ప్రకాష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, భక్షిగూడలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్పొరేటర్ ప్రభుదాస్, నేతలు బండారి నీలంరెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, దూసరి నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

విజయదశమి 'ఉత్సవ్'కు ఎంపీకి ఆహ్వానం

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, ఫస్ట్ ఫేజ్–1 గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ మల్కాజిగిరి బాగ్ ఆధ్వర్యంలో నేడు ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మునుగంటి రాంప్రదీప్ శనివారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల, ఆర్ఎస్ఎస్ క్షేత్రసేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్‌తో పాటు డాక్టర్ జగదీష్‌బాబు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని, ఈ మేరకు ఎంపీ ఈటలకు ఆహ్వానపత్రికను అందజేశామన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేతకు శుభాకాంక్షల వెల్లువ



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బైటింటి శారదా ఈశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం 3వ డివిజన్ కార్యాలయంలో కాలనీసంఘాలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు కార్పొరేటర్లు హాజరై శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

- బేడింటి ఈశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి, రంగారెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు


ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

రామంతాపూర్ : వెంకట్‌రెడ్డినగర్‌లోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు శంభు జయమ్మ ప్రధాన కార్యదర్శి బోనగిరి పద్మ, విశ్వనాథ సుజాత ఆధ్వర్యంలో శనివారం పోలూరు మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆడిపాడారు.

నేరేడ్‌మెట్‌లో..

అల్వాల్: నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి డీఐఈఓ కిషన్ హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు బతుకమ్మలు తయారుచేసి ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఉమాదేవి, కల్చరల్ కమిటీ కన్వీనర్ గోపి, నవనీత, అరుణ వాసంతి, లక్ష్మి, శ్రీలత, అధ్యాపకులు శోభ, రమణి, విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్, శృతి, సంతోషి, లక్ష్మీశారద, పద్మజ, రాజమౌళి, రహీముద్దీన్, రాజ్‌కుమార్, విజయకుమార్, విజయభాస్కర్‌రెడ్డి, రాజేశ్వర్, హసీనా, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.


మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

వ్యక్తి అదృశ్యం


వెంకటేశ్వర్‌రావు (ఫైల్)

మేడిపల్లి: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్ సాయిఐశ్వర్య కాలనీలో నివాసం ఉంటున్న వెంకటేశ్వర్‌రావు (31) ప్రైవేటు ఉద్యోగి. కాగా ఈ నెల 3 న ఉదయం వికారాబాద్‌కు వెళ్తున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బండిసంజయ్‌ను కలిసిన బీజేపీ నేతలు


కేంద్ర సహాయమంత్రితో మచ్చబొల్లారం బీజేపీ నేతలు

అల్వాల్: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ని శనివారం మచ్చబొల్లారం డివిజన్ బీజేపీ నేతలు కలిశారు. అనంతరం పార్టీ విషయాలపై చర్చించారు. కందుకూరి కరుణశ్రీ, నాయకులు మాచర్ల శ్రీనివాస్, ఉదయ్‌ప్రకాష్, అనురాధ, మహేష్‌రాజ్, రాఘవేంద్రచారి, యుగంధర్, తదితరులున్నారు.

డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించండి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్, మేనేజర్ వేణుగోపాల్, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్రైనేజీ పైప్‌లో మట్టిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. అవసరమైన చోట పైపులు వేసి పునరుద్ధరించాలని కోరారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పద్మశ్రీ శిష్య బృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. కళాకారులు సంజన, సహస్ర, శ్రీ హాసిని, రితీక్ష, హస్మిత, శాన్వీ, స్వాతి, మణిప్రియ, భవిష్యల నృత్య ప్రదర్శనతో మెప్పించారు.

ఉచిత పార్కింగ్‌ను కొనసాగించాలి


ఉప్పల్ మెట్రోస్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న యువజన సంఘాలు

ఉప్పల్: మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కొనసాగించాలని పెయిడ్ పార్కింగ్ చార్జీలు వసూలు చేయడం సరికాదని పలు యువజన సంఘాలు ఆరోపించాయి. ఈ మేరకు శనివారం ఉప్పల్ మెట్రోస్టేషన్ల ఎదుట ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర నేత కృష్ణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో పార్కింగ్ చార్జీల వసూళ్లకు నిరసనగా ఆందోళన చేపట్టారు. చార్జీలు వసూలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఫ్రీ పార్కింగ్‌ను యథాతథంగా కొనసాగించాలని, అవసరమైతే అన్ని స్టేషన్లలో పార్కింగ్ వసూలు వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కబ్జాపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మల్కాజిగిరి: తమ స్థలాన్ని కబ్జా చేసేందుకు చొరబడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలమని మాజీ మున్సిపల్ చైర్మన్ గుడిమెట్ల సూర్యనారాయణరెడ్డి కుమారుడు రాకేష్‌రెడ్డి మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మౌలాలి తిరుమల్‌నగర్ సర్వే నెంబర్లు 398,399,409, 410,411/1,411/2, 579 లో 1969 లో 19 ఎకరాల 20 గుంటల స్థలాన్ని కొనుగోలు చేశారని ఇప్పటి వరకు పొజిషన్‌లో తామే ఉన్నామన్నారు. రెవెన్యూ రికార్డులైన పహాణీలో తమ నాన్న పేరే ఉందని, మున్సిపల్ పన్నుతో పాటు ఇతర పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామన్నారు. అక్కడ టైల్స్ పరిశ్రమతో పాటు మెడికల్ ఎక్విప్‌మెంట్ గొడౌన్ ఉందని చెప్పారు. శనివారం ఉదయం వాజిద్ (మాజిద్) అనే వ్యక్తి సుమారు 40 మందితో వచ్చి గేట్ తాళాలు పగులగొట్టి సీసీ కెమెరాలు, డీవీఆర్‌ను ధ్వంసం చేసి వాచ్ మెన్‌పై దాడి చేశారన్నారు. తమ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇదిలా ఉండగా.. తన అమ్మమ్మకు చెందిన ఆస్తిని సూర్యనారాయణరెడ్డి ఆక్రమించుకున్నారని, అతడి వద్ద ఎలాంటి పత్రాలు లేవని మరొకరి వాదన. కోర్టు జడ్జిమెంట్ కాపీలు తమ వద్ద ఉన్నాయని, వక్ఫ్‌బోర్డు ఎన్‌ఓసీ కూడా జారీ చేసిందన్నారు.

స్వచ్ఛందంగా తొలగించండి..

లేదంటే కూల్చివేస్తామన్న ఐలా కమిషనర్

కుషాయిగూడ: కుషాయిగూడ పారిశ్రామికవాడలో రోడ్డును ఆక్రమించి వీధి వ్యాపారాలు చేసుకుంటున్న వారు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేదంటే కూల్చివేతలు తప్పవని ఐలా కమిషనర్ ప్రభాకర్ హెచ్చరించారు. శనివారం ఆయన కుషాయిగూడ పారిశ్రామికవాడ సొసైటీ సిబ్బందితో కలిసి పారిశ్రామికవాడలో ఆక్రమణలను పరిశీలించారు. రోడ్లకు ఇరువైపుల తోపుడు బండ్లు, చిన్న పాటి షెడ్డులు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేస్తున్న వారిని గుర్తించారు. ఈ క్రమంలో పారిశ్రామికవాడలో ట్రాఫిక్ సమస్యలతో పాటు కోర్టు ప్రహరీ చుట్టూ పార్కింగ్ చేస్తున్న వాహనాలతో తలెత్తుతున్న ఇబ్బందులను గుర్తించి ఆక్రమణదారులతో మాట్లాడి సమస్యలను వివరించారు. పారిశ్రామికవాడ నుంచి తక్షణమే వ్యాపారాలు తొలగించాలని సూచించారు. చట్టపరమైన చర్యలకు వెనుకాడమని స్పష్టం చేశారు. సొసైటీ కార్యదర్శి వెంకట్‌రామ్, పారిశ్రామికవేత్తలు సాంబశివరావు, నరేష్, బాబు, బాబురావు, మధుసూదన్ తదితరులున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఉప్పల్: రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని ఉప్పల్ పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. తెల్లవారు జామున రామంతాపూర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వాహనాన్ని బ్లూకోట్ పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో దాదాపుగా 40 బస్తాల రేషన్ బియ్యం బయటపడింది. ఇంటింటి తిరుగుతూ తక్కువ ధరకు సేకరించిన రేషన్‌బియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ముఠా సభ్యులు తెలిపారు. వీరి వద్ద నుంచి టాటా వాహనం (టీఎస్08యూజీ5864), సెల్‌ఫోన్, 1600 కిలోల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడు ఆయూబ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

డిజిటల్ కార్డుకు ఇంటింటి సర్వే


మౌలాలి పార్వతీనగర్‌లో సర్వేచేస్తున్న అధికారులు

మౌలాలి: మల్కాజిగిరి జీహెచ్ఎంసీ అధికారులు ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు శనివారం ఇంటింటి సర్వే చేపట్టారు. వన్ స్టేట్ కార్డు తరహాలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డును అందజేయాలని ప్రభుత్వం భావిస్తోందని 138 వ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ తెలిపారు. కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని, రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఉపయోగపడేలా ఒకే కార్డు అందించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ డిజిటల్ కార్డులో ప్రతి కుటుంబసభ్యుడి హెల్త్ ప్రొఫైల్‌తో పాటు దీర్ఘకాలిక వైద్య సేవలకు ఉపయోగపడేలా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారన్నారు.

మల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా మల్లాపూర్ భవానీనగర్ కాలనీ పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైనా విషయం తెలిసిందే. శనివారం రెండోరోజు అధికారులు ఇంటింటికి తిరిగి కుటుంబసభ్యుల సమాచారాన్ని సేకరించారు. 6 బృందాలుగా ఏర్పడి కుటుంబ వివరాలను నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 680 కుటుంబాలకు సంబంధించిన సమాచారం సేకరించామన్నారు. జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ మల్లాపూర్ వార్డు సూపరిండెంట్ రాజుగౌడ్ పీవో వెంకటేష్‌గౌడ్, ఏఎంసీ అధికారులు, బిల్ కలెక్టర్లు, ఉప్పల్ ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


స్థానికులతో మాట్లాడుతున్న మైనంపల్లి, కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్‌తో కలిసి పర్యటించారు. కాలనీవాసులతో కలిసి పలు సమస్యలపై చర్చించారు. అనంతరం కాలనీలో రోడ్డు నెంబర్–1,3,7లలో రూ.37 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. కాలనీలోని దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సెలెక్ట్ థియేటర్ వద్ద డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్, కాంగ్రెస్ పార్టీ ఏ–బ్లాక్ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.